19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 22 జనవరి 2025 పేజీలు : 8

## అత్యాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధం

- మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీంల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21 : అత్యాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధమని, మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విలాసవంతమైన వస్తువులిస్తామని ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని రకరకాల మాయమాటలతో ఆపర్లు పెట్టి ప్రజల నుండి సభ్యత్వాలు సేకరించి, వారితో మరికొంతమందిని చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజలను మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్లతో నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని వారి

2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం




- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి, 21 : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ లు నిర్వహించి పారదర్శకంగా చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మారం మండలం మేడారం గ్రామంలో నిర్వహించి నగ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంది రమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డు లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో లబ్ధిదారుల ఎంపిక లో అభ్యంతరాలు, దరఖాస్తు ను స్వీకరించడం జరుగు తుంద ని,లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలఫలాలను అందింపజేస్తా మని,ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అడ్లూరి తెలిపారు.అనంతరం నంది మేడారం రిజ ర్వాయర్

2లో

## నిరుద్యోగులకు
## అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న

- ఉద్యోగ రూపకల్పనలో ముందువరుసలో ఉంటా
- ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరికి కృషి
- రాయికల్ పట్టభద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



చురకలు ప్రతినిధి,రాయికల్,జనవరి 21 : నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు.. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు... ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు.. నిరుద్యోగులకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని వెల్లడించారు... ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని... ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరు కి కృషి చేస్తానని పేర్కొన్నారు.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి ఖర్చు చేస్తానని వెల్లడించారు.. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు

- నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి,కోరుట్ల,జనవరి 21 : నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమైనదని,ప్రజా సమ స్యలు, సామాజిక అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా జర్నలిస్టులు పనిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ లో దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు మెమోరియల్, కేపిఎల్ (సీజన్ 5) కోరుట్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు తో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా నేటి మనదేశమ్ పత్రిక యాజమాన్యం రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ముందుగా పత్రిక సంపాదకుడు, రిపోర్టర్ లను శు భాకాంక్షలు తెలిపారు..సమాజంలో జరిగే సమస్యల గురించి నిరంతరం అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్య పరిష్కా రానికి ముందుండేవి పత్రికలు అని, నేటి సమాజానికి పత్రికలు అవసరం ఎంతైనా ఉన్నదని వారు తెలిపారు. ప్రస్తుతం ఎన్నో పత్రికలు, వివిధ చానల్స్ వచ్చినప్పటికీ, నేటి మనదేశమ్ దినపత్రిక ఎన్నో ఏళ్ళుగా ఏకధాటిగా కొనసాగుతున్న తెలిపారు.రోజు రోజుకు ప్రజలు ఆదరాభిమానాలను అందు కుంటున్నదని తెలిపారు. ప్రతిరోజు విశ్లేషణాత్మక మైన కథనాలు, మానవీయ కోణాల్లో రాసే వార్తలకు మంచి

2లో

## ఈనెల 24న కరీంనగర్‌కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

- బహిరంగ సభాస్థలిని సందర్శించిన బండి సంజయ్



చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 21 : కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈనెల 24న కరీంనగర్ కు రానున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించనున్నారు. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన 24 గంటల పాటు నిరంతరాయంగా తాగు నీటి సరఫరా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించ నున్నారు.వీటితోపాటు అంబేద్కర్ స్టేడియంలో రూ. 22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అట్లాగే రూ. 8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అనంతరం రూ. 1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభిస్తారు. అట్లాగే నగరంలోని అంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ. 14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని ప్రారంభిస్తారు. దీంతోపాటు రూ. 10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ల ను ప్రారంభిస్తారు. సుభాష్ నగర్ పాఠశాలలో రూ. 10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను ప్రారంభిస్తారు.అనంతరం కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ ను సందర్శిస్తారు. డంప్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారు. అక్కడి నుండి నేరుగా హౌజింగ్ బోర్డు కాలనీ విచ్చేసి బహిరంగ సభలో పాల్గొంటారు.కేంద్ర మంత్రి ఖట్టర్ రాకను పురస్కరించుకుని స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కమిషనర్ చాహత్

2లో

## అక్రమార్కులకు అండగా... ప్రభుత్వాదాయానికి గండి

**-కార్యదర్శి కన్నింగ్ నేచర్**

**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 21 :** ప్రభుత్వ నిబంధనలకు వ్యవహరించిన ఓ కార్యదర్శి తన కన్నింగ్ నేచర్ బయటపడింది. కోళ్ల ఫారం నిర్వాహకులకు అండగా నిలుస్తూ అధికార దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సంఘటన మండలంలో చర్చాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే మల్లాపూర్ గ్రామ శివారులోని గొర్రెపెల్లి రోడ్డులో అక్రమంగా కోళ్ల ఫారం నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణానికి డీటిసిపి పర్మిషన్ తీసుకోవాల్సి ఉండగా పర్మిషన్ లేకుండా నిర్మాణం చేస్తున్నా సదరు యజమానిపై చర్యలు తీసుకోకుండా నిర్మాణ పనులను ఆపాల్సిన కార్యదర్శి అండగా నిలుస్తూ పర్మిషన్ ఉన్నట్లు ప్రచారం చేస్తూ విద్యుత్ అధికారులను తప్పుదోవపట్టించి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చారు. ఈ నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకొని సదరు యజమాని నిర్మాణం సగానికి పైగా పనులను పూర్తి చేశారు. అంతే కాకుండా 20 గుంటల భూమికి నాలా కన్వేషన్ ఉండగా ఎకరం 37 గుంటలకు పర్మిషన్ తీసుకున్నట్లు చూపెడుతూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్న కార్యదర్శి పనితీరుపై సర్వత్రా విమర్శలున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమ కట్టడాన్నీ నిలిపివేయాలని మండల వాసులు కోరుతున్నారు.

## బీసీ భవన నిర్మాణం కొరకు భూమికేటాయించండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 :** మంథని నియోజకవర్గం కేంద్రంలో బిసి భవన నిర్మాణం కొరకు మంథని మున్సిపాలిటీ పరిధిలో ఐదుగుంటల స్థలాన్ని ఇచ్చుటకు మునిసిపాలిటీ పాలకవర్గం మంగళవారం తీర్మానించడం జరిగింది. ఐదు సంవత్సరముల నుండి బీసీ భవన్ కొరకు నిరంతరం ఉద్యమించిన బీసీల యొక్క కళ అతి త్వరలో సకారం కాబోతున్నది. గతంలోనే మంత్రి శ్రీధర్ బాబు అప్పటి శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అతి త్వరలో బీసీ భవన నిర్మాణం చేపట్టుటకు సంసిద్ధంగా ఉన్నాము స్థలము కేటాయించినందుకు అందుకు కృషిచేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి కి వైస్ చైర్మన్ బీసీ బిడ్డ శ్రీపతి బానయ్య కి కౌన్సిలర్ లందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.అందరి సహకారంతో ఒక సంవత్సర కాలంలో బీసీ భవన్ నిర్మాణం జరుపుటకు ప్రయత్నం చేయగలము మరియు కాంగ్రెస్ పార్టీ బీసీ నియోజకవర్గ కార్యదర్శి కిషన్ జి కృతజ్ఞతలు తెలియజేశారు.గోటికార్ కిషన్ జి, మంతిని డివిజన్ అధ్యక్షులు రవితేజ గౌడ్ మంతిని మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ముత్తారం మండల అధ్యక్షులు,అల్లం కుమారస్వామి,రామగిరి మండల అధ్యక్షులు సదా నందం కమాన్ పూర్ అధ్యక్షులు రవికుమార్ మంతిని పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్జిల్లా కార్యదర్శిమంథని సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ లున్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పై ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 :** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపే రోజులు దగ్గర ఉన్నాయని వ్యాఖ్యలు చేయడం పట్ల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కొట్టే ప్రసాద్ కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శంకర్ ,కుక్క రవి, దపేట సంతు, అవునూర ఓదెలు, నరసింగం ,చిప్పకుర్తి శివలింగం, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం



**మొదటి పేజీ తరువాయి...**ను అధికారులుమండ ల నాయకులతో కలిసి పరిశీలిం చారు,రిజర్వాయర్ నీటి నిల్వను సక్రమంగా మెయింటెయిన చేయాలని, రిజర్వాయర్లో సరిప డ నీటి నిల్వ ఉంచుకొని విడుద ల చేసే విధంగా చర్యలు తీసుకో వాలని సూచించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులు అల్లాడుతున్నరు...

**-ఇకనైనా పెండింగ్ బిల్లులు విడుదల చేయండి**
**-బెజ్జంకిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 21 :**"రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. జెండాలను, ఎజెండాలను, బేషజాలను పక్కనపెట్టి అభివృద్దే లక్ష్యంగా పని చేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలంది స్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈరోజు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో రూ.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ భవన ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయనేమ న్నారంటే....కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసే ఉంటాం. అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నాం. కొట్లాడుకునే జమానా పోయింది. గతంలో నన్ను ఏ అభివృద్ధి కార్యక్రమానికి పిలవకపోయేవారు. ఈసారి పిలిచారు. వచ్చిన. ఈరోజు రూ.3 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నం. యూరియా కొరత లేకుండా చేస్తున్నాం. అట్లాగే ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు రూ.30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీగారిదే. ఒక్కో యూరియా బస్తా మీద రూ. 2,236 లు సబ్సిడీ ఇస్తున్నాం. రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకేట్లను అందిస్తోంది.అట్లాగే ఈ వేదిక మీద కోరుతున్నా.రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 5 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా పల్లె ప్రగతి,.రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, హరిత వనం, కమ్యూనిటీ హాల్,.హైమాస్ లైట్స్, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లే. గ్రామ పంచాయతీల్లో ఆయా అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులను విడుదల చేయడంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది. కానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులివ్వకుండా మాజీ సర్పంచులను వేధించడం సరికాదు. వాళ్లను బాధను అర్థం చేసుకుని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని కోరుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందనే భావిస్తు న్నా.మానకొండూరు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు(నవ్వుతూ). గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది శాంక్షన్ కాగానే ఇప్పుడు గన్నేరువరంపై బ్రిడ్జి నిర్మిం చాలని కోరారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. అందరదూ ఒక విషయం గుర్తుంచు కోవాలి. ఎక్కువగా కొట్లాడితే, ఆవేశ పడితే ఆరోగ్యం ఖరాబైతది. ఎన్నికల ప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే ఎజెండా. నాకైనా ఓట్లేసింది ప్రజలే. కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే. కాబట్టి అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశం. మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పని చేస్తాం. ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది సరికాదు. మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావొద్దు. కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పని చేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధు లతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉంది. దానిని విని యోగించుకోవాలని రైతులను కోరు తున్నా.అట్లాగే లోన్లు తీసుకున్న వారం తా సకాలంలో చెల్లిస్తే.. మిగిలిన వాళ్లకు కూడా ఈజీగా లోన్లు ఇచ్చే అవకాశముంది. తద్వారా ప్రాథమిక సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ స్థాయిలో ఫంక్షన్ హాలు, షాపింగ్ కాం ప్లెక్స్ నిర్మించిన శరత్ రావును అభినం దిస్తున్నా. గతంలో గన్నేరువరం బెజ్జంకి రోడ్డు విషయంలో ఎవరో రాసి ఇచ్చిన దానిని చూడకుండా అప్పటి కప్పుడు చదివిన.ఆ తరువాత ఇక్కడోళ్లే నా దిష్టి బొమ్మలు తగల బెట్టారు.కొందరైతే నా చావును కూడా కోరుకు న్నారు. ఈసారిఅట్లాకాకుండా అన్ని ఆలోచించే హామీలిస్తా.మీరు రాసిచ్చిన దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటా.

## ఈనెల 24న కరీంనగర్‌కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

**మొదటి పేజీ తరువాయి...**బాజ్ పేయి అంబేద్కర్ స్టేడియం వద్ద నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, మార్వాడీ గవర్నమెంట్ స్కూల్, హౌజింగ్ బోర్డులో నిర్వహించబోయే బహిరంగ సభా స్థలి, డంప్ యార్డ్ ప్రాంతాలను సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. అట్లాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభాస్థలి ప్రాంగణాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఖట్టర్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు.


### కన్నాల రానాపూర్ గీత కార్మికులకు న్యాయం చేయండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 :** పాలకుర్తి మండలంలోని కన్నాల రాణాపూర్ గీత కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని పెద్దపల్లి ఆర్డీవో ను జీడి నగర్ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య కోరారు. కన్నాల రాణాపూర్ ప్రాంతంలోని ఈత చెట్లను ఎన్టిపిసి సంస్థ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు ఈత చెట్లను తొలగిస్తున్నారని దీంతో గీత కార్మికులకు తీవ్ర నష్టం వాటితోందని వారి కుటుంబాలు బజార్నపడే దుస్థితి నెలకొందని ఆర్డీవోకు వివరించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గీత కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. దీనికి గాను ఆర్ డి ఓ సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట రానాపూర్ మాజీ ఉపసర్పంచ్ బాలగోని కుమార్ గౌడ్ భామల నాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దండవుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అత్యాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధం

**మొదటి పేజీ తరువాయి...**పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చేయరని, సోషల్ మీడియాలో వచ్చే లింక్లు, ఫోన్ కాల్స్, మేసేజ్ల పట్ల అప్రమత్తం ఉండాలన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్న కూడా మోసపోతే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్కు ఫిర్యాదు చేయాలని, 1930 టోల్‌ఫ్రీకి కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లాలో సైబర్ నేరాల నివారణకు డిఎస్పీ రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పని చేస్తుందన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు



**మొదటి పేజీ తరువాయి...**గుర్తింపు వస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, కోరుట్ల ఆర్డీవో జీవాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల గంగాధర్,కొంతం రాజం, అన్నం ఆనిల్, గడ్డమీద పవన్,జింథం లక్ష్మీ నారాయణ, వసీమ్,వసీద్, రహీం,ఆన్వర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర శేఖర్, ఉపాధ్యక్షుడు సలీం ఫారుఖీ, ప్రెస్ భవన్ అధ్యక్షుడు అలీ నవాబ్, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీరాజం,నేటి మనదేశమ్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ సాజీద్ అలీ, ఆంధ్రప్రభ కోరుట్ల ఆర్ సి. మొహమ్మద్ ముబీన్, మెట్రో ఈవినింగ్ స్టాఫ్ రిపోర్టర్ ఇందూరి నరేష్, వార్త ఆర్సీ రాజేందర్, సీనియర్ రిపోర్టర్ నవీన్ ,సలావోద్దిన్ ,విజయ్, శంకర్ శర్మ,రాజు,సంతోష్,రాము,కోటేష్,మీర్జా ముక్రం బేగ్, భారీ,జామీల్,ఖాలీల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ ఆమోదం ద్వారానే లబ్ధిదారుల ఎంపిక

**-ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి రఘువరన్**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (21) :** గ్రామసభ ఆమోదం ద్వారానే లబ్ధిదారులను జరుగుతుందని జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల ప్రత్యేక అధికారి రఘువరన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని బర్తిపూర్, ఫకీర్ కొండాపూర్, ఎర్రపూర్, కోజన్ కొత్తూరు గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలో భాగమైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్తఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకములకు అర్హులైన లబ్ధిదారుల యొక్క వివరాలను గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో ప్రత్యేక అధికారి చదివి వినిపించారు. జాబితాలో పేరు లేని వారి నుండి కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. వీరి పైన ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే తెలియజేయవచ్చునని అదికారులు పేర్కొన్నారు. గ్రామాలలో లబ్ధిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే సంబంధిత కార్యాలయాల్లో నిరంతరం వారికి కావలసిన ఆర్గారంటీల కోసం తాహసిల్, ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని మండల ప్రత్యేక అధికారి రఘువరన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సాంబరి చంద్రశేఖర్, అఖిల్, అరుణ,మల్లేష్, శైలజ,పంచాయతీ కార్యదర్శులు రాకేష్, రాజ శేఖర్,మహేంధర్, దివకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్స్, గైడెన్స్ వేడుకలను ప్రారంభించిన సీఐ



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జనవరి 21 :** మెట్ పల్లి బస్ డిపో దగ్గర గల స్థానిక అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్ మరియు గైడెన్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు క్రమశిక్షణతో, నీతి నిజాయితీతో మరియు విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా ఉండాలని సూచనలు ఇచ్చారు. .ఈ కార్యక్రమంలో ఎంఇఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ మరియు గైడెన్స్ ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అందరు విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచనలు చేశారు కరస్పాండెంట్ శ్రీ కొత్తూరు శ్రీనివాస్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ స్థాయిలో స్కౌట్స్ మరియు గైడెన్స్ ప్రారంభించిన మొదటి పాఠశాలగా నిలిచింది అని అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడెన్స్ లో సభ్యత్వం తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయిలకు ఎదగాలని విలువైన సూచనలు విద్యార్థులకు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ జిల్లా స్కౌట్ అధికారులు మధుసూదన్, వినోద్ తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 21 :** మెట్ పల్లి పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం భవనంలో ఈరోజు నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ముత్యాల రమేష్ , ఉపాధ్యక్షులుగా నడికుడ పెద్ద సాయన్న ,కోశాధికారిగా చిట్యాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా సమ్మెట గంగాధర్, సహాయ కోశాధికారి పసునూరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా చింతకుంట రాజా గంగారం, కొదురుపాక నడిపోల్ల నడిపి ముత్తయ్య , మద్దూరి బాలగంగాధర్, రాసమల్ల శ్రీహరి, చింతకుంట రవి, రాచకొండ లక్ష్మణ్, ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సంఘం సభ్యులు ఘనంగా సాల్వతో సన్మానం చేశారు. మరియు నూతన అధ్యక్ష కార్యవర్గం మాజీ కార్యవర్గ సభ్యునికి సన్మానం చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా నూతన అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ సంఘం కోసం అహర్నిశలు కష్టపడి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు, సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రత్నాకర్‌రావు స్మారక కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జువ్వాడి నరసింహారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి,21 :** కోరుట్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ మైదానంలో ఐపీఎల్ తరహాలో కేపీఎల్ సీజన్ 5 ప్రారంభం ఈ యొక్క ఐపీఎల్ సీజన్ 5 టైటిల్ స్పాన్సర్ గా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగారావు వ్యవహరిస్తున్నారు వారి తండ్రి కీర్తిశేషులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థం ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది దీనిలో భాగంగా ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు మెట్పల్లి డి.ఎస్.పి రాములు ప్రారంభించారు ఈ సందర్భంగా క్రీడాకారులు చూపే శక్తిసామర్థ్యాలు ఆ దేశ ఆరోగ్య సూచికలు అభివృద్ధికి నిదర్శనాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు అదేవిధంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని మంచి నడవడిక నేర్చుకోవాలని క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అదేవిధంగా జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ఆర్గనైజర్ మొహమ్మద్ మోయిజ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## అతిపురాతన శివాలయ అభివృద్ధి భూమి కొనుగోలుకు విరాళం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (21) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో దాదాపు 3 వందల సవత్సరల అతిపురతన హరహర మహదేవుని శివలయం వద్ద భుమి కోనుగోలు కు వేములకుర్తి గ్రామనికీ చెందిన అలాయల కమిటీ ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్ - కావ్య దంపతులు మంగళవారం 1 గుంట భుమి కోసం రుపాయలు 30 వేలు అలాయలకమిటి అధ్యక్షుడు బర్మ మల్లయ్య కు,కమిటీ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో కోశాధికారి గుడ్ల శ్రీకాంత్, ముఖ్య సలహదారు రాధరపు దేవదాస్,సున్నం భుమన్న,కత్రోజ్ సాయికృష్ణ,పాతర్ల రెడ్డి, బుక్య దత్తద్రీ అలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదరమట్ భూములను పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాస్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్-నిర్మల్ జిల్లా మామెడ మండలం పొనకల్ గ్రామాల శివారులోని గోదావరి నది తీరం పైన నిర్మించిన సదర్ మార్ట్ బ్యారేజ్ భూములను జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ ఆర్డిఓ శ్రీనివాస్ మంగళవారం ఇరిగేషన్, అటవీశాఖ, రెవెన్యూ శాఖ ల అధికారులతో కలిసి కోమటి కొండాపూర్ ,మూలరాంపూర్ గ్రామాలలో కుర్రు భూములను పరిశీలించి, సదరమెట్ బ్యారేజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్,ఇరిగేషన్ అధికారులు అఖిల్, సదర్ మాట్ బ్యారేజ్ డిఈ,ఎఇ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోటివేషన్ తరగతులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (21) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థులకు ప్రత్యేకంగా మోటివేషన్ తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ తరగతులకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఖమ్మం,వరంగల్ నుండి అడ్డిగ శ్రీనివాస్ ఎం ఎస్ సి. పి హెచ్ డి సైకాలజీ. అంతర్జాతీయ సైకాలజీ నిపుణులు విచ్చేసి పాఠశాలలోని విద్యార్థులకు మోటివేషన్ తరగతులు తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రతిరోజు నిర్వహించవలసిన కార్యక్రమాలు విద్య మరియు ఇతర కార్యాలు ఇలా నిర్వహించాలి,ఎలా ప్రవర్తించాలి, పాఠశాలలో ఎలా ఉండాలి పరీక్షలకు ఎలా సంసిద్ధులు కావాలి. తోటి విద్యార్థులతో తల్లిదండ్రులతో గురువులతో ఎలా ప్రవర్తించాలి. అడగడం,వినడం, అనుసరించడం గురించి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా వివరించారు. అనతరం నిపుణులను ఉపాధ్యాయులు చాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-మంత్రులును కలిసిన జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, జనవరి 21 :** కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్లో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మెట్ పల్లి మండలంలోని ఆత్మకూరు సాగునీటి సమస్యను దృష్టిలోకి ఉంచుకొని గ్రామ పరిధిలోని మూడు చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గంలోని రెండు ఆర్టిసి డిపోలకు అదనపు బస్సులను కేటాయించాలని కోరారు. మండల కేంద్రాల నుండి గ్రామాలను కలుపుతూ హైద్రాబాద్ వరకు ఆర్టిసి బస్సులను నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఏర్పాటు కోసం తుంగూరు గ్రామ రైతుల వినతి



**చురకలు విలేకరి. బీర్ పూర్ జనవరి 21 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామాన్ని ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేయాలని తుంగూరు గ్రామ రైతులంతా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్ కి వినతిపత్రం అందించారు. మండలంలో ఇప్పటికే రెండు సొసైటీలు ఉండగా గతంలో తుంగూరు గ్రామం కూడా సొసైటీ గా ఉండేది తర్వాత రోజులలో మండలంలో కొల్వాయి, బీర్పూర్ లలో రెండు సొసైటీలు మాత్రమే ఏర్పాటు అయినాయి. జనాభా పెరుగుదలతో మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ గా తుంగూరు గ్రామం ఉండగా అత్యధిక జనాభా కలిగి ఉన్న గ్రామం ఇప్పుడు రైతులంతా తమ దగ్గరలో ఉందా? మరో నాలుగు గ్రామాలను కలిపి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేస్తే రైతులందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటుందని తుంగూరు గ్రామ రైతులు తెలుపుతున్నారు. ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో నూతనంగా 10 సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చినరని ప్రతిపాదించిన ప్రకారం తుంగూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాలను కలుపుకొని ప్రత్యేక సొసైటీగా ఏర్పటు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ద్వారా తమ గ్రామానికి ప్రతిపాదించిన సొసైటీని కచ్చితంగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి సొసైటీ ఏర్పడకు ఖచ్చితమైన చర్యలు తీసుకొని కచ్చితంగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. తుంగూరు చుట్టూ ప్రక్క గ్రామాల రైతులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కళ సొసైటీ ఏర్పాటు అని అటువంటి సొసైటీ ఏర్పాటుకు ఇప్పుడు అవకాశం వచ్చిందని కచ్చితంగా తుంగూరులో సొసైటీ ఏర్పాటు చేయాల్సిందేనని రైతులు తెలుపుతున్నారు. సొసైటీ ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రం అందించిన వారిలో తుంగూరు గ్రామ రైతులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 21 :** జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మల్యాల మండలం తాటిపెల్లి రెసిడెన్షియల్ కళాశాలలో వివేకానంద జీవిత చరిత్ర, వివేకానంద సూక్తులు, గొప్పతనంపై వ్యాస రచన ఎకోలేషన్ పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. అనంతరం కాంపిటీషన్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్. జిల్లా యువజన వాలంటరీ మారం గణేష్, కళాశాల ప్రధానోపాధ్యాయులు మానస, టీమ్ మెంబర్ లహరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జనవరి 21 :** గొల్లపల్లి మండలం రాపల్లే గ్రామంలో కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలలో భాగంగా ఎల్లమ్మ తల్లిని మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 21 :** జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల ద్వారా కొండకు చేరుకున్న భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించుకుని తమలపాకు, టెంకాయ మొక్కులు తీర్చుకున్నారు. సుమారుగా 15వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించారు.

## అంజన్న అన్నదాన సత్రంకు విరాళం



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 21 :** హైదరాబాద్ లోని బాలనగర్ వాస్తవ్యులు వై.దినేష్ రెడ్డి కుటుంబం మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా స్వామి వారి దర్శనం కొరకు విచ్చేయు భక్తులకు ఉచిత అన్నదానం కొరకు రూ.75 వేల విరాళంగా ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహర్నాథ్ కు అందజేశారు. అలయ అధికారులు విరాళ దాతాలకు స్వామి వారి ప్రత్యేక దర్శనం పిదప ఆశీర్వాదం కల్పించారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, అర్చకులు అభిలాశ్ పాల్గొన్నారు.

## శబరిమలై తిరుగు ప్రయాణంలో గుండెపోటుతో భక్తుడి మృతి

**-పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 21 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం ఓడ్డెర కాలానికి చెందిన సంపంగి జంపయ్య శబరిమల అయ్యప్ప దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బెంగళూరులో ప్రమాదవశాత్తు గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం ఆయన పార్థివదేహం స్వగ్రామం చేరుకోగావిషయంతెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతు ని ఇంటికీ వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సంధర్బంగా 5 వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి మృతుని పిల్లలు మనస్విని, ప్రతీక్ లను తన స్వంత ఖర్చుతో పదవ తర గతి వరకు ఉచితంగా చదివిస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ ఏఈ అమరేందర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే చైర్పర్సన్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి,21 :** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం కార్యక్రమంలో పట్టణంలోని వార్డులలో కరెంటు సమస్యలు త్వర త్వరగా పరిష్కరించిన కరెంటు టౌన్ వన్ ఎ ఇ. జక్కుల అమరేందర్ ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్సు ఘనంగా సన్మానం చేశారు.

## కెనాల్‌కు గండి పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 21 :** ఎస్సారెస్పి కాలువ ద్వార టైలాండ్ ప్రాంతమైన వెల్గటూర్ చెరువులోకి కెనాల్ ద్వారా నీటిని నింపేందుకు అధికారులు నీటిని వదలగా కాలువ పైనున్న బీరుసానిగ్రామానికిచెందినకొంత మంది రైతులు జెసిబి ద్వారా కాలువకు పెద్ద గండి కొట్టడంతో క్రిందనున్న సాగు రైతులు నీరు రాక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలువకు గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకో వాలని కోరుతున్నాను.

## ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 21 :** జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ఈదుల రామయ్య(86) అనే వ్యక్తి మంగళవారం ఉదయం తన ఇంటి ముందున్న వ్యవసాయ బావి వద్ద ప్లేట్ కడిగేందుకు వెళ్లి ప్రమాదవశాత్తున కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతుని సోదరుడు ఈదుల లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**-గ్రామసభల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది**
**-రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతరంగా అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కృషి**
**-రేకుర్తి ఇందిరమ్మ గ్రామసభలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, కొత్తపల్లి జనవరి 21 :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని 18, 19వ డివిజన్లలో రేకుర్తి లో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 21 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని కోరారు. నేటినుండి గ్రామాల్లో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచామన్నారు. ఏకకాలంలో రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. రైతులను ఆదుకోవాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కృషితో సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామని, గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ సభలో, ప్రతి వార్డు సభలో ప్రజలకు వెన్ను దన్నుగా కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలని, ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు చిత్తశుద్ధితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా కుమారస్వామి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (పెద్దపల్లి )జనవరి 21 :** రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షునిగా, తెలంగాణ రాష్ట్ర జేఏసీ సభ్యునిగా రేండ్ల కుమార స్వామి పటేల్ ను నియామించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ తెలిపారు. ఈమేరకు నియామక పత్రం అందజేశారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చెందిన రేండ్ల కుమారస్వామి పటేల్ను దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని బలిజ, కాపు, తెలగ, ఒంటరి రైతుల సమస్యల పరిష్కారానికి, వారి వ్యాపార అభివృద్ధికి, యువత ఉపాధి అవకాశాలకు, వారి ఐక్యతకు పనిచేస్తున్న ఆర్ పి ఎఫ్ తెలంగాణలోని మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు సూచించారు. తన నియామకానికి సహకరించిన రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్కు కృతజ్ఞతలు తెలిపారు. కుమార స్వామి మాట్లాడుతూ తెలంగాణలోని మున్నూరు కాపులను రాజకీయంగా చైతన్య పరచడానికి ఈ సంస్థ పనిచేస్తుందని, సమాజంలోని పలువురి సహకారంతో రాజకీయ సేవలో ఉన్నవారిని ప్రోత్సహిస్తున్న ఈ సంస్థ ద్వారా సంస్థ నియమ నిబంధనలకు లోబడి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సాయం

**-ముస్లిం ఆడబిడ్డ వివాహానికి ఇంటి పెద్ద దిక్కు అయిన వ్యాల్ల హరీష్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) జనవరి 21 :** ముస్లిం ఆడబిడ్డ వివాహానికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఇంటి పెద్ద దిక్కు అయి తన ఫౌండేషన్ ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ స్థానిక వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా యువతి వివాహానికి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను జాహిద్ పాషా, ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్యక్షులు షేక్ హాజీ అలీ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ బాను మాట్లాడుతూ యువతికి తండ్రీ చనిపోయారని, తల్లి పక్షవాతంతో బాధ పడుతున్నారని, ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్, మునవర్, వంశీ క్రిష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్, మొయిన్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి,ముస్తాబాద్, జనవరి21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు మంజూరు కాగా ఆ చెక్కులను మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆవరణం లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్లా బాల్రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మండలంలోని 6 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల పైచిలుకు రూపాయల విలువగల షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరో వైపు సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని,రైతులకు రుణమాఫీ తో పాటు సన్నవడ్లకు 500 బోనస్ ను కూడా ఇవ్వడం జరిగిందన్నారు.అంతే కాకుండా జనవరి 26 నుండి రైతు భరోసాను సంవత్సరానికి 12000 వేస్తూ భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు వేస్తామని,దీనిని ఇందిరమ్మ భరోసాగా పిలవడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ పేద ప్రజలకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనిఆమె తెలిపారు.ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను,రాజిరెడ్డి, ఆంజనేయులు ,తాడేపు కొమురయ్య, ఉన్నారు.

# జనావాసాల్లో విషవనాలు

**- డీవైడర్ల పై నిషేధిత కోనో కార్పస్**
**- ఎక్కడ చూసిన ఆ మొక్కలే**
**- పట్టించుకోని సంబంధిత అధికారులు**



**చురకలు విలేకరి,ముస్తాబాద్, జనవరి 21 :** ముస్తాబాద్ మండలంలోని ప్రధాన రహదారి రోడ్డు డీవైడర్ పై ఉన్న కోనోకార్పస్ చెట్లు.ఈ చెట్ల ఆకులు పశువులు తినవు.ఈ చెట్ల కొమ్మలపై పక్షులు వాలావు.కారణం ఇవి విష వృక్షాలు.ఈ చెట్లకాయల పుప్పొడితో శ్వాసకోస వ్యాధులు వస్తాయి.కానీ మండలంలో హరితహారం లో భాగంగా ఈ కొనొ కార్పస్ మొక్కల ను రోడ్ల డివైడర్లపై నాటారు.ముస్తాబాద్ మండలంలోని పల్లెలలోనూ అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా విషపు మొక్కలను నాటారు.ఆనాటి మొక్కలు ఇప్పుడు చెట్లు ఆనాటి మొక్కలు ఇప్పుడు చెట్లుగా పెరిగి ,పువ్వులు పూసి, కాయలుకాసి విషవనాలుగా మారాయి.ఇలా మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లోను విషవనాలు విస్తరించాయి.వీటిని తొలగించి వాటి స్థలంలో ప్రజలకు,జీవరాసులకు ఉపయోగపడే చెట్లను నాటాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 :** నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు)లిఇందిరమ్మ కాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం నరేష్ ఆధ్వర్యంలోఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన మంచికట్ల శ్యామల యాదగిరి గారికి అరవై వేలు (60000) రూపాయల CMRF చెక్కును , లబ్ధిరాలికి స్థానిక నాయకులతో కలిసి అందచేశారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ & వేములవాడ శాసన సభ్యులు, (రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) శ్రీ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకేమహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ) గార్లకి కృతజ్ఞతలు తెలిపిన మంచికట్ల శ్యామల యాదగిరి గారి కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, గోరింటల రాజమల్లు, పులి రమేష్, కుచన పద్మ, కొండ సరోజన, భోగా రేఖ యువజన కాంగ్రెస్ నాయకులు కుచన సాయి, కొండ శ్రీకాంత్ (చింటూ), ఎల్లే అభిసాయి, అదేపు వినయ్, సిరిమల్లె శ్రీవర్ధన్ (టోనీ) తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో దళిత బహుజన అభ్యర్థులను గెలిపించాలి

**- యాదవ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దేవన బోయిన కుమార్ యాదవ్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జనవరి 21 :** హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ప్రాంతంలో బందెల రాజ భద్రన్న మాల ఆధ్వర్యం లో సామాజిక న్యాయ వేదిక 2025 క్యాలెండరు ను ఆవిష్కరించారు.కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొంత మంది మేధావులు అనుకుంటూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు బహుజనులు మేధావుల మద్దతు ఉన్నదని చెప్పుకొంటున్నారు, గతంలో ఇలానే చెప్పుకొని అగ్రకులస్తులకు అమ్ముడు పోయిన సంగతి అందరికీ తెలిసిందే ఇప్పుడు అదే చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ యువతను మోసం చేయడంగా యాదవ మహాసభ రాష్ట్ర జిల్లా కమిటీలు భావిస్తున్నాయి. యాదవ, దళిత బహుజన మేధావులారా ఈ మోసాన్ని గుర్తించండి ఒక వ్యక్తి స్వప్రయోజనం కోసం మన ఓటును వేయకుండా సామాజిక న్యాయం దళిత బహుజనులకు న్యాయం చేసే బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న తపన కలిగిన పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలి.జాతిని బహుజనులను మోసం చేస్తున్న నీతి లేని వ్యక్తులు ఎంత సంపన్నులు అయినా మనం నిజాయితీ తో ఓడించాలని మేధావులను కోరుచున్నాను ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండల ఆటో యూనియన్ అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్

**-వ్యవస్థాపకులు గౌరవ అధ్యక్షులుగా కట్టెల బాలయ్య ఏకగ్రీవం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండల ఆటో యూనియన్ వ్యవస్థాపకులు గౌరవ అధ్యక్షులు కట్టెల బాలయ్య అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్ (ఎల్లారెడ్డిపేట) ఉపాధ్యక్షులుగా రేండ్ల దేవయ్య (దుమాల).క్యాషియర్ గా దేవానందం (నారాయణపూర్). రైటర్ గా సిహేచ్ పరశురాములు (బండలింగంపల్లి)కార్యవర్గ సభ్యులు గా హనుమ రవీందర్,ఉసి సునీల్.ఎస్.కె నవాజ్. తుపాకుల ప్రవీణ్. పెరుమాండ్ల సతీష్ ,రామిండ్ల దేవానందం ,ఆరేటి రాజశేఖర్ సల్ల సాయి రెడ్డి, జెల్ల శ్రీనివాస్, బత్తుల దేవరాజ్, గోగురివేణు, బి రమేష్, కుమ్మరి పరుశరాములు, గాదం బాల నరసయ్య. గన్నగోని దేవరాజు లు ఎన్నికయ్యారు .ఇట్టి ఆటో యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులు గా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని యూనియన్ అధ్యక్షులు భోగ శ్రీనిస్ పేర్కొన్నారు.ఇట్టి ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక అందరూ మండల కేంద్రం లోని ఆటో యూనియన్ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# కవి గంప ఉమాపతికి గిడుగు రామ్మూర్తి జాతీయ సాహిత్య పురస్కారం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 21 :** నగరంలోని గాయత్రి నగర్ కు చెందిన ప్రముఖ కవి గంప ఉమాపతి గిడుగు రామ్మూర్తి పంతులు స్మారక జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఈమేరకు బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ఈ స్మారక జాతీయ పురస్కారాన్ని కవి ఉమాపతికి ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయనున్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్తంలో ఇచ్చే ఈ పురస్కారానికి వందలాది మంది కవులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉండగా, కరీంనగర్ పట్టణవాసి గంప ఉమాపతికి జాతీయ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు కవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక అంశంలో ఎందుకిలా అనే పుస్తకం వ్రాసినందుకు గంప ఉమాపతి ఈ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు 1958లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో గంప నారాయణ యశోద దంపతులకు జన్మించిన ఉమాపతి కరీంనగర్ లో ఇంటర్, డిగ్రీని పూర్తి చేశారు. తెలుగు పత్రికలలో ఎన్నో కవితలు ఉమాపతి వ్రాసినవి ప్రచురితమయ్యాయి. సమాజాన్ని చైతన్యపరిచేలా, అభ్యుదయ భావాలతో, నిజాయితీకి నిలువుటద్దంగా, నైతిక విలువలతో కూడిన జీవనం కొనసాగిస్తున్న ఉమాపతి సేవలకు ఈ జాతీయ స్మారక సాహిత్య పురస్కారం దక్కింది. నేడు జరిగే ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి రాధా రాణి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. జిల్లా వాసవి ఈ అరుదైన స్మారక సాహిత్య పురస్కారం లభించడం పట్ల జిల్లా వ్యాప్తంగా కలుగులో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో మంగళవారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమం లో ఎస్వోటుజియం జి.రఘు పతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాది పతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి. సత్య నారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# నాయకత్వ విలువలపై విద్యార్థులకు శిక్షణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 :** లీడర్ తన కేడర్ కన్నా ముందుచూపు గలవాడై మార్గ నిర్దేశనం చేయగలగాలని ఇంపాక్ట్ ట్రైనర్స్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా, డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో డిసిప్లిన్ కమాండ్ ఫోర్స్ (డిసిఎఫ్) విద్యార్థులకు 'నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఎలా?' అనే అంశంపై శిక్షణనిచ్చారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు నాయకుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, తాను ముందు నడిచి తన అనుచరులను వెంట నడిపించాలన్నారు. సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండి అనుచరులలో స్ఫూర్తినింపాలన్నారు. ప్రతి పనికి ప్లాన్ బి ప్రణాళికను కూడా సిద్ధం చేసి పెట్టుకోవాలని, లేటరల్ థింకింగ్ కలిగి ఉండాలని, తన అనుచరుల అభిప్రాయాలను, అడ్డంకులను తెలుసుకుంటూ ఉండాలని, ఏ పనిని ఎవరికి అప్పగించాలో తెలిసి ఉండాలని సోదాహరణంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిఎస్ అమరేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట ఆదిత్య, వేణుగోపాల్, సర్వేశ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచార యత్నం

**-కామాందుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పజెప్పిన భాదిత కుటుంబం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 21 :** అభం శుభం తెలియని ఓ చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారం చేయడానికి సోమవారం సాయంత్రం 5-00 గంటల ప్రాంతంలో యత్నించగా బాలిక కేకలు వేయడంతో అప్రమత్తమైన ఆ బాలిక తల్లిదండ్రులు పట్టుకుని దేహ శుద్ధి చేసి అతన్ని పోలీసులకు అప్పగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన శ్రీ గణపతి, శ్రీ దుర్గామాత విగ్రహాలను వివిధ దేవతల ప్రతిమలను తయారు చేసే రాజస్థాన్ కు చెందిన బొమ్మలు తయారు చేసే కళాకారుడు కుటుంబంతో గత పది సంవత్సరాలుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నివాసమై ఉంటూ జీవిస్తున్నాడు.అతనికి ఆరుగురు కుమార్తెలు కాగా వారిలో ముగ్గురు చిన్న కుమార్తెలను అంబేద్కర్ నగర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివిస్తున్నాడు.సోమవారం వారు పాఠశాలకు వెళ్ళి చుట్టి అయిన తరువాత సాయంత్రం 5-00 గంటలకు ముగ్గురు పిల్లలు కలిసి వారి ఇంటికి ఆడూతూ పాడుతూ వస్తుండగా మార్గం మధ్యలో ఉన్న చెట్ల పొదల వైపు కామాందుడు బాలిక కు చాకిలేట్లు ఆశ చూపి ఆత్యాచారం చేయడానికి లాకేళ్ళుతుండగా ఆమే కేకలు వేయడం ఆమేతో పాటు ఉన్న పిల్లలు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న ఆబాలిక తల్లి దండ్రులు వెంబడించి కామాంధుడుని పట్టుకొని దేహశుద్ధి చేసి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.పోలీసులు మాత్రం ఈ సంఘటనపై ఇప్పటివరకు ఏలాంటి ప్రకటన చేయకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

**-జిల్లా వైద్యాధికారి డా. రజిత**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 21 :** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా. రజిత మేడం ఆకస్మికంగా సందర్శించి సిబ్బందికి మీటింగ్ నిర్వహించి అన్ని నేషనల్ ప్రోగ్రామ్ ల గురించి సెంటర్ వారిగా రివ్యూ చేసి అన్ని ప్రోగ్రామ్ లను టార్గెట్ అచీవ్మెంట్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత మేడం తో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ వేణు గోపాల్ , మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుమ్, రాజేందర్ డిపిఓ,డిడిఎంకార్తీక్, పిహెచ్ఎన్ రజని,సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్ పిలు, ఎ ఎన్ఎంలు పాల్గొన్నారు.

# బీడి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జనవరి 21 :** బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల హక్కులు సంక్షేమ పథకాలు అమలు కొరకు బీడీ కార్మిక ప్రదర్శన కార్మిక క్షేత్రంలోని కోరుట్లలోఈనెల 30న జయప్రదంచేయాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు.మంగళ వారం రోజున జగిత్యాల బీడి కార్మిక సంఘం జిల్లా స్థాయి కౌన్సిల్ సమా వేశం సి. ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు జగిత్యాల



జిల్లా కేంద్రంలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరుగుతున్నందున అన్ని మండలాల నుండి భారీ సంఖ్యలో కార్మికులు రావాలని కోరారు.ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలని కనీస పెన్షన్ 5000 రూపాయలు అమలు చేయాలని పిఎఫ్ పొందిన బీడీ కార్మికులకు జీవనభృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం,నేతలు మునుగురి హనుమంతు, ఎన్నం రాధా,వెన్న మహేష్,ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం,గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, ఏఐటీయూసీ నేతలు ఎండి ఉస్మాన్, రామిల్ల రాంబాబు, ఎం సాయి ఈశ్వరి,బాలే పద్మ,బేతి జ్యోతి,బొల్లె లక్ష్మీరాజం, ఎం కిరణ్,అందె వంశీకృష్ణ,సమీర్,సాంబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతరం చేతుల్లోనే సింగరేణి భవిష్యత్తు

**-రామగుండం సింగరేణి జిఎం డి లలిత్ కుమార్**

**-16 మందికి కారుణ్య నియామకా పత్రాల అందజేత**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని)జనవరి 21 :** సింగరేణి బొగ్గు పరిశ్రమ పురోభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని... నూతనంగా బొగ్గు గనిలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన యువతరం చేతుల్లోనే సింగరేణి భవిష్యత్తు ఉందని రామగుండం సింగరేణి జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ అన్నారు.మంగళవారం సాయంత్రం గోదావరిఖనిలోని సింగరేణి జిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా రామగుండం ఏరియా నుండి 16 మందికి నూతనంగా కారుణ్య నియామక పత్రాలను జిఎం లలిత్ కుమార్ అందజేశారు. నూతనంగా గనుల్లో ఉద్యోగ అవకాశాలు పొందిన కార్మికులు ఉద్యోగులతో జియం లలిత్ కుమార్ ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి బొగ్గు గనుల్లో వచ్చిన ఉద్యోగ అవకాశాలను నిర్లక్ష్యం చేయకుండా శతక విధులు నిర్వహించాలని నూతన ఉద్యోగులకు సూచించారు. సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ చెరువుతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని జిఎం చెప్పారు. ఉద్యోగ అవకాశాలు పొందిన ప్రతి కార్మికుడు బాధ్యతగా పనులు చేపట్టాలని, కంపెనీ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు లేనిదే మనం లేమని... కుటుంబ సభ్యుల పట్ల పూర్తిస్థాయిలో గౌరవంగా మెదలాలని జిఎం పేర్కొన్నారు.బొగ్గు గనుల్లో పనిచేస్తున్నప్పుడు రక్షణ సూత్రాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి పెంపుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పరిస్థితులకు అనుగుణంగా మెదులుతూ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని జిఎం లలిత్ కుమార్ ఈ సందర్భంగా నూతన ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సిపింఐఏఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, ఏరియా ఇంజనీర్ డివి రావు, ఎజియం ఐఇడి అంజనేయులు, ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, జి.యం ఆఫీస్ ప్రతినిధి రాజు, సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు న్యాయం

**- లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు**

**- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి జనవరి 21 :** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మంగళవారం చిగురుమామిడి మండలంలోని రేకొండ, చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలు, రైతులు, కూలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయన వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని. అలాగే రైతుల కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ. 12 వేల సాయం అందించబడుతోందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో రెండు విడతల్లో రూ. 12 వేలు అందజేస్తున్నట్లు వివరించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. సుందరగిరి గ్రామ సభలో పాల్గొన్న తహసీల్దారు రమేష్, చిగురుమామిడి గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని, అర్హులైన వారికి కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసిన వారికి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హులను గుర్తించి... ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.గ్రామ సభల ద్వారా వచ్చిన దరఖాస్తులను సమీక్షించడంతో పాటు అదనపు కుటుంబ సభ్యుల చేర్పుకు సంబంధించి అవసరమైన ఆమోదాలు పొందడం జరుగుతుందని అన్నారు. గత గ్రామ సభలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల వద్ద నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపివో ఎన్ రాజుల నాయుడు, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ కార్యదర్శులు, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ వేయించిన వెల్గటూర్ పోలీసులు



**చురకలు విలేఖరి, వెల్గటూర్, జనవరి 21 :** రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా రాయపట్నం కరీంనగర్ వెళ్లే రాష్ట్ర రహదారి వెల్గటూర్ మండలం కిషన్రావుపేట్ గ్రామా నికి వెళ్లే రహదారివద్ద ప్రమాదా లు జరగకుండ వేగాన్ని నియం త్రించేందుకుపోలీసులఆధ్వర్యం లో స్పీడ్ బ్రేకర్ వేయించినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు. వాహనదారులుతగు జాగ్రత్తలతో ప్రయాణించాలని,గ్రామస్థాయిలో ఉన్న రోడ్ల నుంచి మెయిన్ రోడ్ పైకి వెళ్లేటప్పుడు వాహనదారులు రోడ్డుకి ఇరువై పులా చూసుకొని తక్కువ వేగం తో వెళ్లాలని ఆయన సూచించారు.

## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 21 :** కోల్కత్తాలో వైద్యురాలి హత్యాచారం కేసులో నిందితునికి జీవితఖైదు విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించడం హర్షణీయమని మెట్పల్లి ఐఎంఏ అధ్యక్షుడు డా. గంగాసాగర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కోల్కత్తాలో వైద్యురాలి హత్యాచారం కేసులో నిందితునికి జీవితఖైదు విధించడం శుభపరిణామమని, అనుమానితులుగా ఉన్న వ్యక్తులపై విచారణ చేసి వారికి శిక్ష విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా.పి.రవి, కోశాధికారి డా. నిర్మల్ రెడ్డి, ఉపాధ్యక్షులు డా. అమరేశ్వర్, సంయుక్త కార్యదర్శి డా.రమేష్ రెడ్డి, మహిళ ప్రతినిధి డా. రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు డా. జాకబ్ కిరణ్ కుమార్, సెంటర్ కౌన్సిల్ సభ్యులు డా. త్రిలోక్ కుమార్, సభ్యులు డా.రాజేశ్వర్, డా.సాయికృష్ణ,డా. సాగర్ పటేల్, డా. సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రభుత్వ పథకాలు




**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 21 :** అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1,2,3 వార్డులలో ప్రజా పాలన వార్డు సభలను నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా నిరుపేదలకు లబ్ధిదారులకు మంజూరు చేయడానికి అధికారులు గత నెలకు పైగా సర్వేలు చేయడం జరిగిందన్నారు.ఈ సర్వేలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అర్హులను గుర్తించడం జరుగుతుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోకుంటే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.గ్రామసభలో దరఖాస్తు కౌంటర్ ను పరిశీలించారు.వార్డు సభలలో రేషన్ కార్డులకు 90,ఇందిరమ్మ ఇండ్లకు 57 దరఖాస్తులు వచ్చావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విద్యాధికారి రాము,వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్స్ మారంపెల్లి సాయికుమార్, కన్నాక మహేందర్,క్లస్టర్ ఆఫీసర్ బి. వెంకటి,రెవెన్యూ ఆర్. ఐ దేవదాస్, వార్డు అధికారులు, ఆర్. పి లు, ప్రజలు, నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 21 :** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు.ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సునీల్ రెడ్డికి ముజాహిద్ హుస్సేన్ సన్మానం



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జనవరి, 21 :** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఎంతో మంచి పేరు గుర్తింపు పొందిన అడ్వకేట్ ప్రొఫెసర్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి ల్యాండ్ ఎల్ ఏ డబ్ల్యు ఎస్ ఈ ఎక్స్ పి ఈ ఆర్ టి అడ్వైజర్ అడ్వకేట్ ఈ డి జె యు ఎన్ సి టి ప్రొఫెసర్ ఏ యు టి హెచ్ ఓ ఆర్ సి ఓ ఎల్ యు ఎన్ ఐ ఎస్ టి ఏం ఓ టి ఐ వి టి ఐ ఓ ఎన్ ఎ ఎల్ స్పీకర్ డెవలప్మెంట్ ప్రొఫెషనల్ గా గుర్తింపు మంచి పేరు సంపాదించిన ప్రొఫెసర్ అడ్వకేట్ సునీల్ కుమార్ సునీల్ రెడ్డి దగ్గరికి రోజువారి ఎంతోమంది వ్యక్తులు వచ్చి వారికి సంబంధించిన భూమి ఇబ్బందులు ఇతర వ్యక్తులు పెడుతున్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం ద్వారా ఇబ్బందులు భూముల విషయాలలో ఎదుర్కొంటున్న భూమి యజమానులు అందరూ ప్రముఖ సుప్రీంకోర్టు హైకోర్టు ప్రొఫెసర్ సునీల్ కుమార్ సునీల్ రెడ్డి వద్దకు వచ్చి వారి భూమికి సంబంధించిన ఇబ్బందులు తెలియజేసిన భూమి యజమానులకు మంచి సలహాలు ఇస్తూ మీరు ఎవరి ద్వారా ఇబ్బంది పడుతున్నారు వారికి నేను ఇచ్చిన సలహాల ప్రకారము మీరు వెళ్లి అక్కడ ఫిరాదు చేయండి మీయొక్క సమస్య పరిష్కారం అవుతుందని చెప్పటముతో ఆ భూమి యజమానులు ప్రభుత్వం ద్వారా కానీ లేక న్యాయస్థానం ద్వారా గాని వారు వెళ్లి అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ రెడ్డి ఇచ్చిన సలహా ప్రకారం వారు అక్కడ దరఖాస్తులను సమర్పించేటప్పుడు వారి వద్ద ఉన్న అన్ని రకాల డాక్యుమెంట్ కాపీలను జతపరచండి అలాంటప్పుడు అధికారులు తనకి చేసినప్పుడు మీ వద్ద ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లను అధికారులకు చూపెట్టండి అలాంటప్పుడు మీ భూమి మీకు దక్కే అవకాశం 100% ఉంటుందని వారు చెపుతారు అలాంటప్పుడు ఇబ్బందులు పడుతున్న భూమి యజమానులు అధికారుల ద్వారా సంప్రదించిన తర్వాత ఏదైనా ఇబ్బందులు ఉన్నచో మళ్ళీ హైకోర్టు అడ్వకేట్ ద్వారా హైకోర్టులో కేసు వేయించి వారి వద్ద ఉన్న వర్జనాల అన్ని రకాల డాక్యుమెంట్లను హైకోర్టులో సబ్మిట్ చేసినచో తప్పకుండా ఆ భూమి యజమానికి కోర్టు ద్వారా 100% న్యాయం జరుగుతుందని సుప్రీంకోర్టు హైకోర్టు ప్రొఫెసర్ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి భూమి యజమానులకు చాలా మంచి సలహాలు అందిస్తూ ఉంటారు కనుక ఆయన ఇచ్చే సలహాల ప్రకారం ఇబ్బందులకు గురి అవుతున్న భూమి యజమానులు వారి వద్దకు వెళ్లి అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ రెడ్డి ఇచ్చే సలహాల ప్రకారం వారు గనుక అలాగనే ప్రభుత్వం ద్వారా కానీ న్యాయం స్థానంలో కానీ మీరు కేసు సమర్పించినచో మీకు తప్పకుండా 100% న్యాయం మీకు జరుగుతుందని చెప్పి వారి వద్ద ఉన్న జూనియర్ అడ్వకేట్ ల ద్వారా అన్ని రకాల డాక్యుమెంట్లను తయారు చేయించి వారి వారికి సంబంధించిన జిల్లాలో ఉన్న జిల్లా కలెక్టర్లకు దరఖాస్తులను సమర్పించండి అక్కడ న్యాయం జరిగినచో మంచిది లేక మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే మళ్ళీ హైకోర్టులో దరఖాస్తును సమర్పించండి మీ వద్ద ఉన్న అన్ని రకాల భూమి డాకుమెంట్లను అడ్వకేట్ ద్వారా హైకోర్టులో సబ్మిట్ చేయండి మీకు హైకోర్టు న్యాయమూర్తి ద్వారా తప్పకుండా మీకు న్యాయం జరుగుతుందని ఎం సునీల్ కుమార్ రెడ్డి సలహా ఇస్తారు ఇలాంటి ప్రముఖ సుప్రీంకోర్టు హైకోర్టు ప్రొఫెసర్ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి లాంటి వ్యక్తి తెలంగాణ ప్రాంతంలో ఉండటం ఎంతో మంచి ఎం సునీల్ రెడ్డి వద్దకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఒరిస్సా బీహార్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలకు సంబంధించిన భూమి యజమానులు కూడా ప్రముఖ ప్రొఫెసర్ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి వద్దకు వచ్చి సంప్రదింపులు చేస్తారు అలాంటి వారికి మంచి సలహాలు ఇచ్చి వారికి 100% న్యాయం జరిగినట్లు సలహాలు ఎం సునీల్ రెడ్డి ఆ భూమి యజమానులకు సలహాలు ఇస్తారు ఇలాంటి ప్రముఖ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డిని ఒక భూమి విషయంలో ఈరోజు కలిసినప్పుడు అక్కడ వచ్చిన భూమి యజమానులకు వారు ఇస్తున్న సలహాలను చూసి చాలా సంతోషం పడుతూ తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పేరు గుర్తింపు పొందిన ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డిని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శాల్వాతో సన్మానం చేసి పుష్పగుచ్చం ఇచ్చి మరియు స్వీట్ తినిపించి వారికి అభినందనలు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కొంతమంది పత్రిక విలేకరులు అడిగిన ప్రశ్నలకు మమ్మద్ ముజాహిద్ హుస్సేన్ జవాబిస్తూ ప్రముఖ సుప్రీంకోర్టు హైకోర్టు ప్రొఫెసర్ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి లాంటి వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తార్నాకలో ఉండటం అక్కడికి ఎక్కడినుండో దూరపు ప్రాంతాల నుండి ఇలాంటి ప్రముఖ సలహాదారుడు అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి వద్దకు వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు వారికి తోచిన సలహాలు ఇస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూమి యజమానులకు అన్ని రకాల సలహాలు ఇస్తూ వారి ఎంతో సంతోష పడుతూ వారు అక్కడినుండి వారు వచ్చిన ప్రాంతాలకు తిరిగి వెళ్ళటం ఎంతో మంచిగా నాకు నచ్చిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమందికి వారి యొక్క భూమి విషయాలలో మానసికంగా కుమిలిపోతూ ఉంటారు అలాంటి వారు ఏం చేయాలో తోచక కోర్టుకు వెళ్ళటం పదిమందిలో పంచాయతీలు పెట్టి ఏమి కానప్పుడు ఏం చేయాలో ఇబ్బందులు పడుతున్న వారు భూములకు సంబంధించిన అనేక రకాల సలహాలు సూచనలు ఎన్నో వందలాది మంది యూట్యూబ్ ఛానల్ లలో ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి కి సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే గూగుల్ను ప్రెస్ చేసి ప్రముఖ ప్రొఫెసర్ అడ్వకేట్ ఎం సునీల్ కుమార్ సునీల్ రెడ్డి గురించి యూట్యూబ్ లో అయినా ఇచ్చే సలహాలు స్వీకరించి ఆ సలహాల ప్రకారము రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి మన దగ్గర ఉన్న అన్ని రకాల డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసిన చో మన భూమి మనకు దక్కే అవకాశం ఉంటుంది అలా కానప్పుడు పేరు గుర్తింపు పొందిన ప్రొఫెసర్ అడ్వకేట్ సునీల్ రెడ్డిని సంప్రదించండి మీ సమస్యలను మీరు పరిష్కరించుకోవాలని భూమి యజమానులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు

# మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు సేవలు అభినందనీయం



**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి, మెట్పల్లి, జనవరి 21 :** మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు సేవలు అభినందనీయమని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఛైర్పర్సన్ రాణవేణి సుజాత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులో మరమ్మత్తులపై 40 అంశాల గురించి ఏకగ్రీవ ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత తెలిపారు. అనంతరం పారిశుధ్య పనుల నిర్వహణ కొరకు పనిముట్లు కొనుగులు దోమల నివారణకు సంబందించి వస్తువుల కొనుగోలు మరియు పారిశుధ్య వాహనాల మైనర్ రిపేర్స్ సీసీ కెమెరాల ఏర్పాట్లు ఏకగ్రీవ ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.పలువురు కౌన్సిలర్లు పలు పట్టణ సమస్యలైన విధి దీపాలు,లైటింగ్,డ్రైనేజీ వంటి సమస్యలను తీర్చాలని సభ దృష్టికి తీసుకురాగా మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు చైర్మన్ సుజాత సూచించారు. అనంతరం పాలకవర్గ పదవీవిరమణ కార్యక్రమం నిర్వహించారు. చైర్పర్సన్ సుజాత ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర్ కమిషనర్ మోహన్,కౌన్సిలర్స్,కో - ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి




**చురకలు విలేకరి, బీర్పూర్ జనవరి 21 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామంలో ఏ ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రజలకు యువకులకు తెలియజేశారు. ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు మండల పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాల గురించి వివరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అతివేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ను ఉపయోగించకూడదని అత్యవసర కాలు వస్తే ప్రక్కన వెహికల్ ఆపి మాట్లాడుకోవాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి వల్ల తమ ప్రమాదంలో పడటమే కాకుండా ఎదురుంగా వచ్చే వాహన దారులను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు.డ్రైవింగ్ సమయంలో వాహనదారులు చేసే అనవసర తప్పులతో వాహనాల ప్రమాదాలు జరగడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదని వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని ఇంటివద్ద మీకోసం ఎదురు చూసే మీ కుటుంబ సభ్యులు భార్య పిల్లలు ఉంటారని అతివేగంతో కుటుంబాలకు తీరని వేదన ఏర్పడుతుందని ముఖ్యంగా యువత చాలా జాగ్రత్తగా ఉండాలని నిదానమే ప్రధానమని వాహనలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శేఖర్, తుంగూరు గ్రామ ప్రజలు, యువకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.